Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol 30. Andhra Patrika Madras, Wednesday, 5-5-43 No. 28

పోలండు-రష్యా విభేదాలు

తొలగించుటకు బ్రిటిషు అమెరికను ప్రయత్నాలు

లండను, మే 4:—

నేడు కామన్సుసభలో బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెను గారు ఈక్రింది రీతిగా ఒక ప్రకటన చేసిరి.

ఇటీవల పోలెండుకు రష్యాకు కలిగిన తగాదాసంగతి కొన్ని విషయములు నేను చెప్పవలెనని విరారు కోరుచున్నారు.

వేలకొలది లక్షలకొలది రష్యనులను పోలెండువాసులను జర్మనులు నిర్దాక్షిణ్యంగా హత్యచేయుచుండిరి. ఇటువంటి వీరు నేడు రష్యనులకే కొన్ని ఘోరహత్యలను ఆరోపించిరి. జర్మనుల దుష్ప్రచారమును నెచినిచెల్లవద్దని పోలెండు ప్రభుత్వంతో బ్రిటిషువారు ఆరంభంలోనే చెప్పిరి. అనేక విధాలుగా దీన్ని ఉపేక్షించిరి. కాని, అవాస్తవాల నిజానిజములనుగూర్చి విచారణ చేయుటకై రెడ్ క్రాసు విచారణ సంఘమును నియమించవలెనని పోలెండు ప్రభుత్వంకోరెను. ఈ విషయంగా పోలెండు ప్రభుత్వం కోరుటకల్ల పోలెండుకు రష్యాకు స్వర్థ యేర్పడి సంబంధచిచ్ఛేదం జరిగింది. ఈసంబంధచిచ్ఛేదమునకు శత్రువులే కారణభూతులుగాని ఇందువ్వరు నూకారు. ఈవైషమ్యమును వీలైనంత త్వరలో తొలగించవలెనని యే బ్రిటిషువారు కోరుచున్నారు. ఆ రెండురాజ్యాలు కలిసి మెలిసి స్వనహాంచాలి. ఈ అనుసంధానమునకై అమెరికాప్రభుత్వంతో బ్రిటిషువారు ఆలోచించుచున్నారు.

30-7-41 తేదీని పోలెండు-రష్యా ఒడంబడిక వ్రాసికోబడెను. అది సత్యంగానే సాగింది. అదే తిరిగి అమలులోనికి రాగలదు.

మిత్రరాజ్యాల అయికమత్యానికి భంగం మాత్రం హిట్లరు కలుగజేయజాలదు.

గ్రీనువుడ్ గారు:—మిత్రరాజ్యాలు ఎంతవరకు సమాజాంగీకారమునకు రాగలవో అంతవరకు కర్తవ్యం నిర్ణయించి ఆ మేరవరకు పోలెండు-రష్యాలకు సమాధానమార్గం నూహించ వలెనని అమెరికా ఇంగ్లండులు ప్రయత్నించుచున్నవా?

యీడెను గారు:—అవును, అదియే మా ఉద్దేశము.

రెడ్ క్రాస్ సంఘ విచారణ సంకల్పం సుందుగా తెలియజేయబడెనా?

కార్మికపక్ష సభ్యులైన కాప్సుగార్కి రెడ్ క్రాసుసంఘమువారిని విచారణచేయ కలసినదిగా పోలెండుప్రభుత్వం కోరుటకు ముందుగా బ్రిటిషువారికి ఆ సంకల్పాభిప్రాయమును పోలెండుప్రభుత్వం తెలియజేసెను?

ఈడెను గారికి యీవిషయమై ఎంతో తక్కువ తరిక్కి తే అంతమంచిది. సర్ థామస్ యూరు గారు ఈడెను గారు అవలంబించిన తూర్పీం భావమునే ఈ దేశములోని వారందరు అవలంబించవలసినదిగా యీ పార్లమెంటు సభవారు సిఫార్సు చేసెదరా? ఈడెను గారు అట్టిపద్ధతినే ఇంగ్లాండులోని ప్రజలందరూ అవలంబిస్తున్నారని నా అభిప్రాయము.

మోలటోవ్‌తో బ్రిటిష్ రాయబారి సంభాషణ

లండను, మే 4.—

రష్యా విదేశాంగ మంత్రియగు మోలటోవు గారితో రష్యాలోని బ్రిటిషు రాయబారి యగు సర్ ఆర్చిబాల్డు కాగ్రకెర్ గారు పోలెండు-రష్యా తగాదా విషయమై మాట్లాడుచున్నారు. వీరి సంభాషణల పర్యవసానములను లండనులోని బ్రిటిషు ప్రభుత్వానికి తెలియదేయుచున్నారు.

పోలెండు ప్రెసిడెంటు రేడియో ప్రసంగం

లండను, మే 4:—

పోలెండు ప్రెసిడెంటు రాజ్యాజు గారు లండను రేడియోలో నేటిరాత్రి యిట్లు చెప్పిరి:—

1-9-39 తేదీని పోలెండుదేశం జర్మనీతో యుద్ధం చేయుటకు సంకల్పించింది. ఆ సంకల్పంతోనే నేటికిని పోలెండుప్రజలు వ్యవహరిస్తున్నారు. యుద్ధానంతరం అయిరోపా ఖండంలో శాంతి సంస్థాపన జరిగితే అప్పుడు పోలెండుకు న్యాయం జరుగగలదు. అయిరోపాఖండ మధ్యస్థరాజ్యాల అయికమత్యం దృఢంగా ఏర్పడుటకొరకే, పోలెండు కృషిచేస్తోంది. రాబోయే ప్రపంచశాంతిసంస్థాపనవల్ల చిన్న రాజ్యాలను పెద్దరాజ్యాలు పీడించుటకు అవకాశ ముండరాదు.

రూజువెల్టుగారి యభినందనము

పోలెండుప్రజలు స్వదేశంలోను ఇతర దేశాలలోను ధైర్య సాహసములతో పోరాడుచున్నందుకు అభినందించుచున్నాను. అని రూజ్‌వెల్టుగారు పోలెండు ప్రెసిడెంటు రాజ్యాజుగారికి అభినందన సందేశమును పంపిరి.

బిజర్టాకు 13 మైళ్లలో మిత్రసేనలు

టునిస్ వైపు అమెరికా సేనల పురోగమనం

జూను మొదటివారంతో యుద్ధం ముగియవచ్చు

న్యూయార్కు, మే 4:—

"బిజర్టా ట్యూనీసుల పతనములతో ట్యూనీసియాయుద్ధము పూర్తియగును. ఉత్తరట్యూనీసియా ఉత్తర భాగమున గల బిజర్టారేవుకు ఫ్రెంచిసేన ఇప్పుడు 13 మైళ్ల దూరము. ఉత్తరాఫ్రికా ఫ్రెంచి హైకమిషనరు జీరోగారు చెప్పినట్లు జూన్ నెల ప్రారంభముతో ట్యూనీసియాలో యుద్ధము ముగిసి మిత్రమండలికి అచ్చట సంపూర్ణమగు విజయము చేకూరును. అతర్వాత యూరోపుపై దండయాత్ర సాగించుటకు వీలుండును. ఏడాదిలోగా జర్మనీ పడిపోవునని జీరోగారు చెప్పినజోస్యము నిజము కావచ్చును. బ్రిటను అమెరికాలు బ్రిటనులో సేకరించుకొన్న బలములో అత్యల్పభాగము మాత్రమే ట్యూనీసియాలో వ్యయమైనది. జూను నెలలో యూరోపుపైకి నడిపినచో కొన్ని నెలలు వరుసగా యుద్ధము చేయుటకు వాతావరణస్థితి అనుకూలముగా నుండును." అని అమెరికను పత్రికయగు హెరాల్డు ట్రిబ్యూను వ్రాసినది.

బిజర్టా మార్గము

గారాయట్ అచ్‌కెల్ పరగ్సుయొక్క ఉత్తరతీరమున ఫ్రెంచిసేన తూర్పుగా త్రోసికొనివచ్చి బిజర్టాకు 18 మైళ్ల దూరములో నుండగా అమెరికనుసేన ఇంకను 5 మైళ్ల వెనుక నున్నది. బిజర్టాపట్టణముపైన ఇక్కడినుండి పెద్దభాగ ఫిరంగులను గురిపెట్టి కాల్పవచ్చును. చాలామంది జర్మను లిచ్చట ఖైదీలుగా చిక్కుపడిరి.

మెటూరు ప్రదేశము

మెటూరును పట్టుకొన్న అమెరికనులు నలుముఖముల పురోగమనము సాగించుచున్నారు. ఈ శాన్యముగా ముందుకు పోయిన కొంత అమెరికనుసేన గారాయట్ అచ్‌కెల్ పరగ్సుకు పడమర ఒక స్థలమును చేరుకొనెను. ఫెరివిల్లీకి ఇంకను యెంత దూరమున నున్నదో సరిగా తెలియదు. ఫెరివిల్లీ, ఉత్తర ట్యూనీసియా ఉత్తర భాగములోని బిజర్టాకు కొన్నిమైళ్ల దక్షిణమున నున్నది.

ఫెరివిల్లీపై ఫిరంగులు కాల్పుటకు తగినంత సమీపమునకు అమెరికనులు వచ్చియున్నట్లు కొన్నివార్తలలో కలదు.

మెటూరునుండి ట్యూనిస్ వైపుగమనం

మెటూరుకు ఆగ్నేయంగా కొంత అమెరికనుసేన పైనునదివంకకు సాగిపోవుచున్నది. పైనునది పెనుక ఎత్తయినగుమికలదు. ఈ నదివద్దను కొండలవద్దను జర్మనులు నిర్మించిన బలమైనరక్షణలు దాటగలిగిన ట్యూనిసుకు పోవుసమర్థలమును చేరుకొననసును ఇచ్చట పోరుచున్న జర్మను సైనికులు చాలామంది రష్యానుండి ఇటీవల తొందరగా తెప్పింపబడినవారు. వారిలో ఖైదీలుగా చిక్కినవారు అమెరికను ఫిరంగులనుకి అమోఘముగానున్నదని ప్రస్తుతించిరి. రష్యాలో ఎచ్చటను తమ సేనపైన ఫిరంగులింత భీషణముగా మ్రోగలేదనిరి.

బె.టూరుకు దక్షిణమున బెబూర్బావంకకు వయనము

మెటూరునుండి 8 మైళ్లు దక్షిణముగా వచ్చిన అమెరికను సేన బెబూర్బాకు 10 మైళ్లదూరములో నున్నది. ఇదివరకు తిక్కినవైపుల బ్రిటిషు అమెరికను సేనలచే ముట్టడింపబడిన బెబూర్బాకు ఈ విధముగా క్రొత్త అపాయ మేర్పడినది గ్రీకుబాల్డు కొండలను శత్రువు ఖాళీచేసెను. ఇవి అమెరికను కళ్లమునుటవల్ల జర్మను సప్లయిమార్గముల కాటంకము కలుగును.

మెటూరుకు ఈశాన్యమున ఫెరివిల్లీ చుట్టుప్రక్కల కొండలలో ఫ్రెంచివారు రక్షణకు నిర్మించిన దుర్గములతో పాటు జర్మనులు క్రొత్తదుర్గ శ్రేణులను ఇటీవల నిర్మించుకొనిరి.

జర్మనుసేన తిరోగమనము

మెటూరువద్ద వేటుపడిన జర్మనుసేనలో అత్యధికభాగము బెబూర్బావంకకే వెనుకకు తగ్గుచున్నది. ముఖ్యస్థలములను ప్రాణప్రదముగా రక్షించుకొనుచుండిన జర్మనులు ఇప్పుడు అనవసరముగా తమసైనికులను బలియిచ్చుటకన్న ముఖ్యస్థలములను కోల్పోవుటే మంచిదని అనుకొనుట వారి దృష్టిపథములో కలిగిన మార్పుకు నిదర్శనము.

మెడ్జెజ్ ఎల్ బాబుప్రదేశం

మెటూరునుండి దక్షిణముగా బెబూర్బాకు వచ్చు అమెరికనుసేనతో పాటు మెడ్జెజ్ ఎల్ బాబునుండి ఉత్తరముగా బ్రిటిషుసేన బెబూర్బాను సమీపించినది. బెబూర్బా ఇకశత్రువశమునందుండునది చాలా కొద్దికాలమే.

వాన్ ఆర్నింగారు

జర్మను సేనానాయకు వాన్ ఆర్నింగారు ట్యూనీసియానుండి వెడలిపోయి గనువార్తకు అంతగా ఆధారము కనుపించదు.

జర్మను సైనికులకు కఠినమైన వుత్తరవు

తప్పని పరిస్థితిలోపోయినను జర్మనుసైనికులు మిత్రమండలిసేనలకు లొంగిపోయినచో ఆ సైనికుల కుటుంబములు దండింపబడునని జర్మను అధికారులు ప్రకటనచేసిరి.

బెంగాలు ఆగ్నేయభాగంపై విమానదాడులు

జపాను విమాన సంచలనం హెచ్చింది

అరకాను అడవుల్లో గస్తీదళాల పోరాటం

ఢిల్లీ, మే 4:—

అరకానులో జపాను విమాన విజృంభణము హెచ్చినది. నిన్న నేడు మాండ్లాపై జపాను విమానాలు దాడివెడలెను. బుధవారాంకమీద శత్రువిమానాలు నేడు దాడి నడిపెను.

బాలీబజారుమీదకూడా జపాను విమాన దాడి జరిగెను. యెచటనుకూడా విశేషనష్టం కలగలేదు. జనహాని స్వల్పము.

బాలీబజారుమీదకు 8 జపాను బాంబు విమానాలున్నూ కొన్ని పోరాటవిమానాలున్నూ వచ్చెను. చాలా యెత్తుగా ఎగిరెను.



మెట్టపోరాటంలోని శేషమేమియు లేదు. కొండలవద్ద పంజాబీపటాలములు పోరాడుచున్నవి.

అరకానులో వర్షాలు త్వరలోనే ప్రారంభము కానున్నవి. అందువల్ల జపానుసేన అచట మరొక దండయాత్ర సాగించవలెనంటే త్వరలోనే సాగించవలెను. లేనిచో వర్షాలవల్ల తర్వాత ఆటంక మేర్పడును.

మిత్రవిమానదాడులు

బ్రిటిష్ విమానాలు ఆక్యాబుమీద బాంబులు వేసెను.

యూనాను పరగణాలోనికి 30 జపాను విమానాలు దండెత్తివస్తే అమెరికను విమానాలు యెదిరించి పోరాడెను. 6 జపానువిమానాలు పడగొట్టబడెను. 7 జపానువిమానాలు నెదరగొట్టబడెను.

అమెరికను విమానాలు మధ్యబర్మాలోని వాటాంగుమీదను మేమియోమీదను మే 2 వ తేదీని 15 టన్నుల బాంబులు వేసెను.

మిట్కియానాకు యీశాన్యంగా 6 మైళ్లలోఉన్న ఒక వంతెనమీదకూడా బాంబులు వేయబడెను.

పిన్యాకు తూర్పుగాఉన్న మరొకవంతెనమీదకూడా వేయబడెను.

ఏప్రిలులో 200 ఆక్సిసు నావలు నాశనమొనర్చబడెను

లండను, మే 4:—

150 నుండి 200 వరకు ఆక్సిసునావలు మధ్యధరాసముద్రంలో ఏప్రేలుమాసమున మునిగి నావలచగ్గల మూలమున నష్టపరుపబడెనని లండనులో సమాచారం తెలుస్తున్నది. వాటిలో 50 నమ్మకంగా నుంచబడెను. ఒకపెద్ద క్రూయిజరు మూడు డిస్ట్రాయర్లు రెండు జలాంతర్గాములు 22 సప్లయి నావలు మునిగినవాటిలో కలవు. విశేషముగా నెడెనవాటిలో ఒక పెద్ద క్రూయిజరు ఒక డిస్ట్రాయరు 32 సప్లయి నావలు కలవు. ట్యూనిసు ప్రదేశపు రేవులపై జరిగిన దాడుల మూలమున మరి 27 సప్లయి నావలు బహుశా నశింపుదును.

ఎమెరీతో పోల్చుట తప్పు

గాంధిజీనిగురించి హెరాల్డు వ్రాతలకు ఆక్షేపణ

లండను, మే 5:—

ఈ నెల మొదటితేదీని లండనులో వెలువడిన డెయిలీహెరాల్డు పత్రిక సంపాదకీయ వ్యాసంలో గాంధిగారిని అమెరీగారిని పోలుస్తూ సంపాదకుడు ఇట్లు వ్రాశాడు.

"దృఢవ్రతంలో ఏమెరీగారు, తన ప్రబల శత్రువగు గాంధిగారిని చాల సన్నిహితంగా పోలియున్నారు. సంకుచితములగు జాతీయాశయములే భావిప్రపంచ నిర్మాణానికి పునాదులుగ నుండవలెననియే గాంధిగారి అభిప్రాయం. ఎమెరీ అభిప్రాయంకూడా అదే.

ఈ సంపాదకీయములోని భావాలను నిరసిస్తూ పార్లమెంటులో పేల్సు కార్మికుల ప్రతినిధిగా వున్న డబ్ల్యు. జి. కోవుగారు సంపాదకునకు కిట్లు వ్రాశాడు.

"గాంధిగారున్ను భారత కాంగ్రెసు నాయకులున్ను చేసిన ప్రకటనలన్నిటినికూడా నేను సాకల్యంగా చదివాను. కాని గాంధిగారినీ కాంగ్రెసు నాయకులనూ ఎమెరీగారితో కలిపి పోల్చి వ్రాయుటకు—వారి వ్రాతలలో—ఎమెరీగారి సామ్రాజ్యతృష్ణాపరత్వం లేశమైనాఎక్కడా కనుపింపలేదు. గాంధిగారిని అమెరీగారితో పోల్చుడానికి గాంధిగారి ప్రకటనలలో నాకేవిధమైన సాక్ష్యముక్కు కనబడలేదు. తమ దేశంయొక్క సంపూర్ణస్వాతంత్ర్యాధికారము ఒక అఖిల ప్రపంచ అంతర్జాతీయ సంఘం యొక్క అధికారంక్రింద నుండివుండే పద్ధతికి అంగీకరించి అటువంటి సంఘంలో చేరడానికి భారతకాంగ్రెసు నాయకులు యెప్పుడు సంసిద్ధులుగానే వున్నారు. ఇందుకు అమెరీగారు సంసిద్ధులుగాలేరు" అని కోవుగారు వ్రాశారు.

ఈవారపాద్దున్న వెలువడిన డెయిలీ హెరాల్డు పత్రికలో కోవుగారు తనకు వ్రాసిన ఈలేఖను సంపాదకుడు ప్రకటించాడు. దాని దిసువను తన సమాధానమును కూడా వ్రాశాడు.

సంపాదకీయ వ్యాసంయొక్క వాదపరంపరనికూడా కోవుగారు క్రొత్తగా గ్రహించలేకపోయారు. మా వ్యాసంలోనివాక్యాలకు పూర్వాపర సందర్భానికి భంగం కలిగేలాగు కోవుగారు వాటిని చీల్చి పాలేశారు. తన వాదానికి సహాయకులు తోచిన వాక్యాలను ఒక మూలనుంచి ఒక వాక్యాన్ని మరొక మూలనుంచి మరొకవాక్యాన్ని తీసి "గాంధిగారికి సామ్రాజ్య సిద్ధాంతంమీద అభిమానం వుందని మేము గాంధిగారిని నిందించామని" కోవుగారు వ్రాశారు. మేము మా వ్యాసంలో అలాగు వ్రాసివుండనేలేదు. "ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్యం లభించవలెనని భారతీయులు కోరేయెడల యుద్ధం ముగిసిన తరువాత బ్రిటనుదొరతనంవారు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యమును ఇస్తారు" అని సర్ స్టాఫర్డ్‌క్రిప్సుగారు ఇండియాకు వెళ్లినప్పుడు కాంగ్రెసు నాయకులతో చెప్పారు. యుద్ధం ముగిసినదాకా ఇండియాకు స్వాతంత్ర్యంయియ్యబడదని క్రిప్సుగారు చెప్పినందున కాంగ్రెసు పార్టీవారు దీని కంగీకరించలేదు. తత్ఫలితమే ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యమును నిగ్రహించి కాంగ్రెసువారు కోరారు. ఈ ఆలస్యానికి తమ అసమ్మతిని తెలుపడంతో మాత్రమే కాంగ్రెసువారు తృప్తిపొందలేదు. యుద్ధకార్యాలకు ఆటంకమును కలిగించే ఒక వుద్యమమును కూడా నెలకొల్పి కాంగ్రెసువారు ప్రారంభించారు. ప్రపంచంలో అన్నిదేశాలకున్ను కూడా స్వాతంత్ర్యమును కలుగజేయడానికే మిత్రమండలివారు అక్షరాజ్యాలవారితో యుద్ధంచేస్తున్నారు. ఈ యుద్ధంలో అక్షరాజ్యాలవారికి జయం కలిగినట్లయితే ఇండియా దేశంలోని ప్రజలకందరికి కూడా తప్పకుండా దాసానుదాసత్వం అనగా అతి నీచమైన బానిసత్వం లభిస్తుంది. అని కాంగ్రెసువారికి బాగా తెలిసివుండిన్నూ కూడా వారు యుద్ధకార్యాలకు ఆటంకమును కలిగించే వుద్యమమును ప్రారంభించారు గనక జాతీయములైన ఆశయాలు కాంగ్రెసువారిని గ్రుడ్డివారిని గా చేశేశాయి. వారిని కేవలం అవివేకులనుగా చేసేశాయి. అని మేము సంపాదకీయంలో వ్రాశాము. అందు కు కాంగ్రెసు వారి వుద్యమమును ప్రారంభించడం కంటె యింకా మిక్కిలి స్పష్టమైన నిదర్శనం మరొకటి వుంటుందా.

మిత్రనావల నష్టము

జర్మనుల లెక్కలు

లండను, మే 4:—

తమ జలాంతర్గాములు మార్చిలో 851600 టన్నుల నావలను ముంచినట్లును ఏప్రేలులో 415000 టన్నుల నావలను ముంచినట్లును జర్మనులు ప్రకటించిరి. మార్చికన్న ఏప్రేలులో మిత్రనావలనష్టము సగము తగ్గినదని వారి లెక్కల ప్రకారమే తేలినది.

18 నుండి 40 వయస్సుగల ఫ్రెంచివారందరిని జర్మనీకి సంపాలి

రష్యా ప్రతికూల ఒడంబడికలో ఫ్రాన్సు చేరాలి

లవాలుకు హిట్లరు వత్తిడి

జ్యూరిచ్, మే 4:—

18 నుండి 40 వయస్సుగల ఫ్రెంచివారందరిని ఎట్టి మరతులేకుండా జర్మనీకి పంపాలని నీ రష్యా ప్రతికూల ఒడంబడికలో ఫ్రాన్సు చేరాలని నీ యం. లవాలుకు హిట్లరు కోరియున్నట్లు యిక్కడ నమ్మకమగు వార్త తెలుస్తున్నది.

చైనాలో పెద్ద విమాన యుద్ధములు

ఆకాశ గోడుగులతో శత్రుసైనికుల దింపుచున్నారు

చైనాసేనల విజయం

చుంకింగు, మే 4:—

చైనాదక్షిణభాగంలోని హూనానుపరగణాలో పెద్ద విమానయుద్ధములు జరిగెను. జపాను విమానాలకంటె ముందు రెట్లుగా అమెరికను విమానాలు ఈవిమాన యుద్ధంలో పాల్గొనెను. 7 జపాను విమానాలు పడగొట్టబడెను. మరొక 7జపాను విమానాలు చెడగొట్టబడెను. అమెరికను విమానాలన్నియు భద్రంగా తిరిగివచ్చెను.

జపాను విమానాలు చాంగ్షా నీగుల లో మరఫిరంగులు కాల్చెను. హూనాను పరగణాకు చాంగ్షా ముఖ్యపట్టణము ఆ నీగులలో మరఫిరంగులను కాల్పుటవల్ల రెండుగు పౌరులకు నష్టము హానికలిగెను.

టాయి హాన్సాను పర్వతాలవద్ద పోరాటం

టాయి హాన్సాను పర్వతములవద్ద జపాను సేనలు పోరుచున్నవి. ఒకచోట ఆకాశగోడుగులతో జపానువారు తమ సైనికులను దింపిరి. గాడులు ఎగురుదాడులు వంటివంటనే జరిగెను. కాని జపానుసేన ముందుకు పోలేదు.

యూనాను వద్ద

యూనాను పరగణా పశ్చిమ భాగంలో కెంసుసంపనుండి జపానుసేనలు ఉత్తరంగా ముందుకు పోవుచున్నవి.

కెంసుటింను సరిహద్దుకు వాయవ్యంగా సెకాంగ్సీ నది దక్షిణ తీరమున ఉన్న హూకాంగ్ పట్టణంవద్దకు జపాను సేన మే నెల 1 తేదీని దండెత్తెను. కాని, చీనా సేనలు ఆ జపాను సేనలను అడ్డుకు పరిమి చేసెను.

బర్మీరియా జర్మనీకి తోడ్పడదు

లండను పైత్రికలో హెచ్చరిక

లండను, మే 5:—

లండను పైత్రికపత్రిక నేడిట్లు వ్రాయుచున్నది:—

జర్మనీకి తోడ్పడుచున్నవారిని ప్రతిఘటించుటకు బర్మీరియాలో సాగుచున్న ఉద్యమము బలపడును. బర్మీరియా ప్రజలు ఆందోళనచేసి, క్రూరముగా ప్రవర్తించుచున్న అధికారులపై దెబ్బకొట్టెదరు. ప్రభుత్వ వ్యవహారములు సాగకుండ చేసెదరు. దీనివల్ల దేశములో కలిగిన అసంతృప్తిని గూడ వీరు వృద్ధిచేయ బయత్నింపవచ్చును. ఐనను మిత్రమండలివారిపై యుద్ధము ప్రకటించి అనేక క్రూరకార్యములు, విధ్వంస కార్యములు గావించిన బర్మీరియావారు యింతకంటె యెక్కువ నష్టపరిహార మొసంగవలెనని మిత్రమండలివారు కోరదగియున్నారు. నోటిమాటలతో పశ్చాత్తాపము వెలిబుచ్చుటయు, ఇందు బర్మీరియా బాధ్యతయేమియు లేదని చెప్పుటయు తమ్ము కనికరింపవలెనని అనుచుటయు చాలదు.

బర్మీరియాలో అరెస్టులు

లండను, మే 4:—

బర్మీరియాలో సోమవారంరాత్రి సందేహాస్పదమైనవారిని నాలుగువందలని పోలీసులు అరెస్టు చేశారని సోఫియానుండి సమాచారము తెలిసినట్లు బర్లిను రేడియో తెలిపెను. ముఖ్యపట్టణములో రాకపోకలను నిషేధించి వచ్చిపోయేవారిని పోలీసులు సోదా చేసినట్లు వార్త తెలుపబడుచున్నది.

విషవాయుప్రయోగం

కామన్సులో ప్రధాని ప్రకటన

లండను, మే 4:—

"ఈ దేశము విషవాయు ప్రయోగమునకు గురియగుటకు పూర్వము జర్మనులు విషవాయు ప్రయోగము గావించిరను విషయమును గూర్చిపరుచుటకు చర్యలు కైకొనబడునా? రష్యావారిపై విషవాయు ప్రయోగము జరిగినమాట వాస్తవమా కాదా యని కనుగొనుటకు తటస్థదేశముల వారితోకూడిన ఒక కమిషను నేర్పరుతురా? అని కామన్సుసభలో ప్రధాని చర్చిలుగారిని ప్రశ్నించిరి.

ప్రధానిప్రకటన

ప్రధాని ఈక్రింది ప్రత్యుత్తర మొసంగెను:—

శత్రువులు విషవాయువు ప్రయోగించిరని ప్రభుత్వమువారికి నిశ్చయమగువరకు ప్రతీకారమునకై చర్యకైకొనబడదు. ఈ వ్యవహారములో సహాయము చేయవలెనని తటస్థరాజ్యములవారి నాహ్వానించు ఉద్దేశము ప్రభుత్వమువారికి లేదు.

హెచ్చరిక అవసరమును సూచన

గత యుద్ధములో పారిబాటులు జరిగియుండుటచే, యీసారు హెచ్చరికతో కండుటవసరమని సూచించు ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగను, 'ఈ విషయము నాకు తెలియదు.' ఐనను, మనమిత్రులగు రష్యావారు నిజము తెలుపుదురని నాకు గట్టి నమ్మకము కలదు.' అని చర్చిలుగారు చెప్పిరి.

రస్సెలు దీవుల ఆక్రమణ

వాషింగుటను, మే 4:—

సాలమనుదీవులవద్ద గడాలు కెనారుకు వాయవ్యంగా ఉన్న రస్సెలు దీవులను అమెరికనులు ఫిబ్రవరిమాసంలో ఆక్రమించిరని నేడు అమెరికను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించెను. అచట అమెరికనులు ఎవరూ ప్రతిఘటించలేదు.

రస్సెలుదీవులకు 120 మైళ్ల దూరములో న్యూజార్జియాదీవులలో ముందాపద్ద జపాను వారి పెద్ద విమానాశ్రయం ఒకటి కలదు. రస్సెలుదీవులు తూర్పునుంచి పడమరకు 20 మైళ్లు విస్తరించియున్నవి. వీనిలో రెండు దీవులు ముఖ్యమైనవి. ఇదిగాక నిన్న దీవులు చాలా కలవు.

ఫిజీలో భారతీయులకు సైనికసేవ

సువా, మే 5:—

జూను 1 వ తేదీలోగా నమోదుమంది భారతీయులు సైన్యంలో చేరకపోయిన యెడల భారతీయులకు నిర్బంధ సైనికసేవా పద్ధతి వర్తింపజేయబడునని ఒక ప్రభుత్వప్రకటన దెలుపుచున్నది. సైనికులుగానో కార్మికులుగానో యిప్పటికి సేవ చేస్తున్న అనేక వేల ఫిజియను వాలంట్రీగాక వారితో పాటు యీ సౌకర్యమూడా కావలసియున్నదని ప్రకటన తెలుపుచున్నది.

గమనింపుడు!

మేము తయారుచేసిన పరిశుద్ధ పరచుగలము, గరలు కోరినవారికి తెలుపుగుము:

వెయింట్లు, అన్నిరకాలు, కలిపి తూగుగా నామన్న మట్టి వెయింట్లు, పాంట్లు, తెలుపుగేయు అవిసినూనె, కుంకుమపైలెము, బ్రష్షులు, తదితర పనపలు.

చిల్లరసామానులు: సూక్ష్మాలు, ఉలులు, కత్తులు, తీగెగేలు, తీగెగేలు, ఆకుపట్టు, రంపాలు, హ్యాండ్ రంపం బ్లేడులు, బర్మా బిట్లు. నెం. 2.

హామీ పైవుల: సాధారణంవి, గట్టిగుడియు మరియు ఆగ్నిగోళ్లు బడినవి కలవు.

వివరాలకు:— మద్రాసు మెటల్స్ మార్టు,

ఫోను: 8110 - 1/82, మింట్ స్ట్రీట్, మద్రాసు Grams : 'Metalsmart'

జాతీయ ఉద్యమములో ప్రజాసేవకులు.



[illegible]

[illegible] పెట్టెలు, టోపీలు, బిల్లురిజ్యా పాదంలో [illegible] అభివృద్ధి నేల్పు మోడా [illegible] యింగ్లీ [illegible] తలిసినవారికి [illegible] ఎంచదగి. [illegible] నాగ్యతలను బట్టియుండును. నాగ్యతాపత్రముల కొరకు వినఖాస్తులు పంపుకొనుడు.

Kewalrams, The white Shop,
Rattan Bazar, Madras.

[illegible]

నోటీసులు

మద్రాసు కార్పొరేషను

విద్యాపన్ను విధించుటకు యుంగా, మద్రాసు యెలిమెంటరీ యెడ్యుకేషన్ ఆక్టులోని 34 సెక్షను, మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు 98-ఎ (2) సెక్షను ననుసరించి ప్రకటన.

మద్రాసు ప్రభుత్వము వారు మద్రాసు సిటీ మునిసిపల్ చట్టములోని 98-ఏ సెక్షనుయొక్క సబ్-సెక్షను 4 ననుసరించి, తమ ది 10-4-1948 న తేదీ నెం. 3489 (ఎ) ఎ 8 ఎడిషన్ మెమోరాండంలో చేసిన ఉత్తర్వు ననుసరించి మద్రాసుకార్పొరేషన్ కౌన్సిల్‌వారు మద్రాసు సిటీ మునిసిపల్ చట్టములోని 98, 99 సెక్షనుల ననుసరించి విధించిన ఆస్తిపన్నులో, మద్రాసు యెలిమెంటరీ యెడ్యుకేషను ఆక్టు 34 వ సెక్షన్ ప్రకారము 1943 44 సంవత్సరమునకు విధించిన ఎడ్యుకేషన్ విద్యాపన్ను 8% నుంచి 12% కు మార్చునట్లుగ 20 4-1948 న తేదీనాటి ప్రొసీడింగ్సులో పిర్యాదునిచ్చి యున్నారు. కాబట్టి ఎలిమెంటరీ యెడ్యుకేషన్ ఆక్టు ననుసరించి, విద్యాపన్ను 1986 నట్టము 10 ప్రకారము సవరణ చేయబడిన 1919 మద్రాసు సిటీ మునిసిపల్ చట్టము 98, 99 సెక్షనుప్రకారం విధించిన ఆస్తిపన్నులో 12% అయి యున్నది. మార్పుచేయబడిన యీపన్ను 1948 సం॥రం ఏప్రిలు 1 వ తేదీ నుండి అమలులోనికి వచ్చును. కావున ఆవిధముగా 1948-44 సం॥ మునకు విధించబడును.

మద్రాసు, 1948 సం॥ మే 1. } జె. పుల్లారెడ్డి, కమీషనరు.

మద్రాసు కార్పొరేషను

ఆస్తుల ట్రాన్సఫరులు

మద్రాసుసిటీ మునిసిపల్ ఆక్టు 103వ సెక్షనుక్రింద, యేఆవరణకుగాని, యితరము, ఆస్తిపన్నును చెల్లించవలసినవారియొక్క పైటెలు ట్రాన్సఫరు చేయబడినప్పుడు, యెవరి పైటెలు ట్రాన్సఫరుచేయబడినదీ, ట్రాన్సఫరు దస్తావేజు పూర్తియైన తర్వాతగాని అది రిజిస్టరు చేయబడినదో రిజిస్ట్రేషను పూర్తియైనతర్వాతగాని, దస్తావేజు లేకుండ ట్రాన్సఫరుచేయబడినతర్వాతగాని మూడు మాసములలోపుగానున్ను, యేఆస్థికిగాని, యితరము పన్ను చెల్లించవలసిన వ్యక్తి మరణించుటవలన సదరు ఆస్తు పైటెలును పొందిన, ఉత్తరాధికారులు, మరణించినవారి మరణానంతరము ఒక సంవత్సరములోపుగానున్ను అట్లు ట్రాన్సఫరు అయినట్లుగా, కమీషనరుగారికి తెలియపర్చవలెను. ఇది పన్ను చెల్లించువారి విధ్యుక్తధర్మమైయున్నది. అంతేగాక యిట్లు యజమానులకు కూడ మంచిదే. ఎప్పటికప్పుడు, వారి ఆస్తులహక్కుల విషయమై, కార్పొరేషనువారు సరియైన రికార్డులను ఉంచుటకు వీలుకలుగును. పైటెలు ట్రాన్సఫరును తెలియజేయకపోవుట చట్టము ప్రకారము తప్పిదమగును. అందుకుగాను రూ 50/-ల వరకు జరిమానా విధించబడవచ్చును. కాబట్టి యిట్టిపైని యెవరుగాని ఆటు తెలియజేయకపోయినచో, వారు ప్రొసిక్యూషనుకు లోనగుదురని యిందులోముగా అందరికి తెలియపరచడమైనది.

మద్రాసు, 1948 ఏప్రిల్ 30. } జె. పుల్లారెడ్డి, కమీషనరు.

ఉచిత పథకము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/- లు గణించుకోవాలని కుతూహలం [illegible] శే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి 6 నెలల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫ్యాన్సీ గాజులు, ఒకజత వెనిపోలు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు కొనలుగా కలపబడును. ఉచితం—ఉపకరణాలు, [illegible] వివరములకు [illegible] చిరునామా. [illegible] A/2-85)

THE ALLIED TRADERS,
(A. P) P B 261, Lahore.

[illegible] అండ్ కో, (రిజిస్టరు) వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

[illegible] 22 సంవత్సరములు [illegible]

రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) [illegible]

గంటలసంబాంగం

స్వభానుసం॥ వైశాఖ శు॥ త్రయోదశి
1943 సం॥ మే 6 గురువారం

శు॥ ద్వితీయ 4-12 రోహిణి 6-9 వర్జ్యం రా 9-41 ల 11-28 కు.

శు॥ తృతీయ మే 7 శుక్రవారం

శు॥ తృతీయ సా 5-15 మృగశిర నక్షత్ర వర్జ్యం ఉ 12-11 ల 1-55 కు.

ఆంధ్రపత్రిక

స్వభానుసం॥ వైశాఖ శు॥ ప్రథమ
బుధవారము

ప్రయాణీకులకు అసౌకర్యం

అమృతబజారు పత్రిక సంపాదకులైన శ్రీ తుషారకాంతిఘోషుగారు గత మార్చినెల అలహాబాదును దిల్లీకి మొదటి తరగతి పెట్టెలో ప్రయాణం చేస్తూ మిలిటరీ ఉద్యోగుల జబర్దస్తీవల్ల ఆ పెట్టెలోనుంచి వెళ్లిపోవలసి వచ్చిన పరిస్థితులు సవిస్తరంగా నిన్న మా పత్రికలో ప్రచురించాము. శ్రీ ఘోషుగారొక్కరికే కాదు, సుప్రసిద్ధులైన దేశీయులకనేకులకు ఇలాంటి అనుభవాలు ఇదివరకెన్నో జరిగినవి. వాటిలో అధికారుల దృష్టికి తేబడినవి కొన్నిమాత్రమే. ప్రస్తుత సందర్భంలో భారత ప్రభుత్వపు యుద్ధరవాణాశాఖ సభ్యులు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు శ్రీ ఘోషుగారికి కలిగిన అసౌకర్యానికి క్షమార్పణ కోరుతూ వారికి సమాధానం రాశారు; కొంతమేలు. జరిగిన దానికి విచారం ప్రకటించినప్పటికీ, రవాణాశాఖ సభ్యుని సమాధానం కూడ సంతృప్తికరంగా లేదనే చెప్పాలి యుద్ధకారణాలవల్ల రైళ్లల్లో మిలిటరీ వుద్యోగస్థులకు కొన్నిస్థానాలను, లేక పెట్టెలను ప్రత్యేకించడంలో ఆక్షేపణ లేదు. కాని, మిలిటరీవారు రెండుమంది ప్రయాణం చేస్తారో అంతమందికే తావు ప్రత్యేకించటం సబబుగాని కొద్దిమందికోసం వున్న తావంతా రిజర్వుచేసి తక్కిన ప్రయాణికులకు ఇబ్బంది కలిగించటం క్రమమైన పద్ధతా? ప్రస్తుత సందర్భంలో శ్రీ ఘోషుగారెక్కిన పెట్టెలో నాలుగు స్థానాలకుగాను మూడు స్థానాలు మాత్రమే ఇద్దరు మిలిటరీ ఆఫీసరులు, వారితోబాటు మరొక యూరోపియన్ స్త్రీ ఆక్రమించుకున్నారు. ఎవ్వరూ ఆక్రమించుకోకుండా ఖాళీగావున్న స్థానాన్నే శ్రీ ఘోషుగారు రాక్రమించుకున్నది. అయినప్పటికి పెట్టె యానస్థానారక్షణశాఖవారికి ప్రత్యేకించబడిందన్న నెపంమీద సదరు మిలిటరీ వుద్యోగులు పట్టుబట్టి ఘోషుగారిని పెట్టెలోనించి దింపించారట. యుద్ధపు కక్కుర్తివల్ల ప్రజలిప్పటికే రైలు ప్రయాణంలో తావు చాలక నానాయిబ్బందుల పాలవుతున్నారు. అలాంటిది అవసరమయి నంతకంటే ఎక్కువ స్థలాన్ని మిలిటరీవారికి ప్రత్యేకించటం మామూలు ప్రయాణికులకు మరింత అసౌకర్యంకాదూ? మిలిటరీవారికి వసతులు కల్పించటం [illegible] మనుష్యులకు అసౌకర్యం లేకుండా చూడటం కూడా ప్రభుత్వవారికి [illegible] విధాయకమే.

శ్రీ ఘోషుగారిని పెట్టెలో నుంచి దింపించిన మిలిటరీ వుద్యోగస్థులైనా, ఘోషుగారి యనుచరులైనా అంతకంటె మర్యాదగా ప్రవర్తించి తమ నాగరకతను పోషించుకోవలసింది. ఘోషుగారు తాము కాన్పూరులో దిగి వేరొక బండిలోకి పోతామని చెప్పినా, మిలిటరీ వుద్యోగస్థులు అందుకు కూడ సమ్మతించక, వెంటనే ఖాళీ చేయవలసిందని పట్టుబట్టడంలో వారి మూర్ఖం మాత్రమే వెల్లడి అయింది. తమతోటి ప్రయాణికుడు భారతీయుడు గాక, ఐరోపీయుడైతే వారి కింతటి ఆక్షేపణ వుండేది కాదేమో!

స్పే. కో. ఆర్డినెన్సు క్రింద శిక్షితులు

కలకత్తా హైకోర్టులో ఒక విడుదలకు దరఖాస్తు

కలకత్తా, మే 4:—

1942 వ సంవత్సరంలో రాజప్రతినిధి చేసిన 11 వ సంఖ్యగల ఆర్డినెన్సు చెల్లదని కలకత్తా హైకోర్టు స్పెషలు బెంచివారు యీ మధ్యను తీర్పుచెప్పారు. ఈ ఆర్డినెన్సు క్రింద నరియలు (జెన్సుగు)లో స్పెషలు మేజస్ట్రేటుగా నియమించబడిన ఒక ప్రభుత్వోద్యోగి ఒకనికి 4 ఏళ్లు కఠినశిక్ష వేశాడు. దొరతనంవారి ధనాగారాలను (ట్రెజరీ) దోచుకోవడం, పోలీసుస్టేషనులను నాశనం చెయ్యడం మొదలైన పనులను దొరతనంవారికి నష్టమును కలిగించే యితర పనులను చేసే నిమిత్తం తుపాకులను దొంగలించడానికి యితడు కుట్రపన్నాడని పోలీసువారి రికార్డు కేసుచేశారు. ఈ కేసులో స్పెషలు మేజస్ట్రేటు పైనిలేపబడిన రీతిగా యితనికి నాలుగేళ్లు కఠినశిక్ష వేశాడు.

11 వ ఆర్డినెన్సు చెల్లదని కలకత్తా హైకోర్టు స్పెషలుబెంచివారి రిటీవల తీర్పు చెప్పారు. గనక యితనికి శిక్ష వేయడానికి నరియలు స్పెషలు మేజస్ట్రేటుకు అధికారం లేదు. గనక యితనిని వెంటనే వదలివేయవలెనని కోరుతూ యితని న్యాయవాది యీ వారాళ కలకత్తా హైకోర్టులో దరఖాస్తుపెట్టాడు.

న్యాయమూర్తులు ఎడ్గరె, లాడ్జిగార్లు ఈ వారాళ నరియలుజిల్లా మేజస్ట్రేటుకు నోటీసు పంపారు.

అమెరికా బొగ్గుగనుల వివాద పరిష్కారం

వారానికి 6 రోజుల పని

వాషింగ్టన్, మే 4:—

బొగ్గుగనుల అన్నిటిలో పనివారికి వారానికి 6 రోజులపని యుండాలని కేబినెటుమంత్రి ఇక్కడగారు ఉత్తర్వు చేయనున్నారు. ప్రభుత్వంవారికి అధికారముక్రింద ఏకాంట్లు పని చేస్తున్న సుమారు 3850 గనుల ఆపరేటర్లకు ఇక్కడగారి యీ ఉత్తర్వు తంతిద్వారా తెలుపబడెను. ఆగనులోజల నారం అవలంబించని గనులకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిక్కడగారు ఇక్కడగారు తెలిపిరి.

సమ్మె చేసేవారికి శిక్ష

సమ్మె చేసేవారికిని యుద్ధ సామగ్రి ఉత్పత్తిని మందపరచటానికి యత్నించేవారికిని రెండేండ్ల వరకు కఠిన శిక్ష 10 వేల డాలర్ల వరకు జరిమానా విధించుటకు ఒక శాసనమును సెనేటరు జెన్సుగారు రీవాళ ప్రవేశపెట్టిరి.

నాజీఉద్యోగి కుమార్తె అపహరణ

లండను, మే 4:—

హిట్లరుచే హాలెండులో జర్మను పరిపాలనాధికారిగ నియమింపబడిన సెస్ ఇంకార్టుగారి కుమార్తెను ఎచ్చి దేశభక్తులు పట్టుకొనిపోయి వారిస్వాధీనమందు తాళట్టుగా నుంచుకొనియున్నట్లు స్వతంత్ర ఫ్రెంచి ఏజెన్సీ ఇస్తాన్బుల్ విలేఖరికి అందిన సమాచారంవల్ల తెలిసినది. జర్మను పోలీసులు ఆవిడకుగాను గాపించిన సోదాలు నిష్ప్రయోజనమయ్యెను. వచ్చిదేశభక్తులు హాలెండు దేశద్రోహులైన 41 మంది పెద్దలగల ఒక పట్టిక తయారుచేసియున్నట్లును వారిలో 14 మందిని ఇప్పటికే నంపివేసినట్లును వార్త తెలుస్తున్నది.

హాలిఫాక్సు ప్రభువు

రూజువెల్టు అధ్యక్షునితో మాట్లాడెను

వాషింగ్టన్, మే 4:—

బ్రిటిషు అగ్రరాజ్యమంత్రి యగు హాలిఫాక్సు ప్రభువును వైటు హౌసువారి హాలిఫాక్సు ప్రభువును రూజువెల్టు అధ్యక్షుడు సమావేశమైనారు. ఆ సమావేశంలో అంతర్జాతీయ విషయములను గురించి చర్చించినట్లు తెలియవచ్చినది.

రష్యాయుద్ధం:

క్యూబానులో ఘోరయుద్ధము

క్రిమ్స్కియాను జర్మనులు ఖాళీచేసిరి

క్రిమియానుండి కొత్త జర్మను సేనలు

మాస్కో, మే 4:—

కాకససులో క్యూబానులో యుద్ధ దృశ్యములు భయంకరముగా నున్నవి.

ఇద్దట రష్యను సంరంభమును ఎదుర్కొనుటకై క్రిమియానుండి జర్మనులు మరికొన్ని క్రొత్త సేనలను విమానములపై తెప్పించిరి.

జర్మను నష్టము

జర్మనులకు కలిగినవన్నటము సామాన్యము కాదు. కొలది వారములలో ఇక్కడ సుమారు 600 విమానములను వందలకొలది ఫిరంగులను 20 వేల సేనను నష్టపరచుకొనిరి.

క్రిమ్స్కియానుండి శత్రు నిర్గమనము

క్రిమ్స్కియాను తాము ఖాళీచేసి వెడలిపోయినట్లు జర్మనులు ప్రకటించిరి.

నవరాసిస్కుకు ఆగ్నేయమున పెద్ద యుద్ధము జరుగుచున్నది. నవారాసిస్కు పట్టణ దక్షిణ భాగములో రష్యనులు స్థిరపడియున్నారు. యుద్ధము చాలా ఘోరముగా నున్నదని జర్మను రేడియోకూడ ఒప్పుకొన్నది.

క్రాస్నోడారువద్ద 55 జర్మను విమానములను సోవియటు విమానములు కూల్చినవి.

రష్యాలో జర్మనుసేనలకు టాంకులకు ఇతర ఆయుధసామగ్రికి కేంద్రములైన మేలిటిపోల్, ఆస్ట్రాఖాన్లపైన మే ఒకటి రెండు మూడు తేదీలలో సోవియటు విమానములు బాంబులు వేసి చెప్పారానంత నష్టము కలుగజేసెను.

ఇతర రంగములు

కాకససు కాక ఇతరరంగములలో కూడ యుద్ధమునకు ఉభయుల సన్నాహములు రప్పితే యుద్ధ విశేషము లెక్కువగా లేవు యూక్రేనులో బాలక్లేయాకు దక్షిణమున నూరుమంది జర్మనులు మృతిపొందిరి.

జర్మను ఆయుధ ఫ్యాక్టరీలలో పనికిగాను బలవంతముగా రష్యనులను తీసికొనిపోవు రైలును రష్యను గొరిల్లాదళము లాపి తమవారి నందరిని విడిపించెను.

పసిఫిక్‌లో జపాను జలాంతర్గాముల సంరంభం

ఆస్ట్రేలియాకు అత్యధిక ప్రమాదం

నౌకా శాఖామంత్రి ప్రకటన

అడిలేడు, మే 4:—

ఆస్ట్రేలియాకు నౌకాశాఖామంత్రి యగు మాకెనగా రిట్లు చెప్పిరి:—అట్లాంటిక్కు మహాసముద్రంలో శత్రు జలాంతర్గాములు ఏవిధంగా నావలను ముంచుచున్నవో ఆస్ట్రేలియాచుట్టును జపాను జలాంతర్గాములు కూడా విజృంభించుచున్నవి.

ఈ శత్రు జలాంతర్గాములవల్ల ప్రమాదం అతితీవ్రంగా ఉంది. ఈ యుద్ధంలో చేరిన తర్వాత ఆస్ట్రేలియాకు శత్రు జలాంతర్గాములవల్ల ప్రమాదం కలుగలేదు.

జపానుజలాంతర్గాములు ఒక్కసారి తమ మకావునుండి బయలు దేరితే 50 రోజులవరకు సముద్రంమీద తిరుగుతూ వుండగలవు. ఆస్ట్రేలియాకు ఇతరదేశాలనుంచి సప్లయిలు రాకుండా ఈజలాంతర్గాములు సముద్రమార్గాలను అరికట్టి బంధించుచున్నవి.

డార్వినురేవుపై జపాను విమానదాడి

మిత్రవిమానాల అధికనష్టకారణం

లండను, మే 4:—

డార్వినురేవుపై జపానువిమానాలు గత ఆదివారం దాడి చెయవలిసప్పుడు మిత్రవిమానాలు ఎదిరించి పోరాడెను. మిత్రవిమానాలకు ఎక్కువనష్టం కలిగెను. వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేకపోవుటవల్లనే మిత్రవిమానాలు ఎక్కువగా నష్టమయ్యెను. ప్రచండమైన తుపానుగాలి వీచెను. అందువల్ల పాలా మిత్రవిమానాలు జపానువిమానాలను [illegible] తిరిగి [illegible] సముద్రంమీదకు పోయెను. కాని తుపానుగాలికి ఆగలేక మిత్రవిమానాలు సముద్రమునందు నిర్బంధవిధిగా [illegible]

పంజాబు అసెంబ్లీ ఎన్నిక

[illegible], మే 4:—

[illegible] గారి మరణంవల్ల పంజాబు అసెంబ్లీ ఖాళీ అయిన స్థానమునకు [illegible] గారు (ముస్లింలీగు) ఎన్నుకోబడిరి. (ఎ. ప్రె.)

ద. ఆ. భారతీయులపై నిషేధచట్టము

బ్రిటిషుప్రభుత్వం జోక్యం కలుగచేసుకోదా?

పార్లమెంటులో ప్రశ్నలు - ఆట్లీ సమాధానాలు

లండను, మే 4:—

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వమువారు ఏస్యాటిక్ రిస్ట్రిక్షన్ ఆఫ్ ఇండియన్ ఆక్టు గావించుటకు పూర్వమును, అనంతరమును బ్రిటిషు ప్రభుత్వమువారికిని, ద. ఆఫ్రికా ప్రభుత్వమువారికిని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములను, రాయబారములను వివరంగా శ్వేతపత్రములో గాని, మరియొక పత్రములో గాని ప్రచురింతురా? అని సెలవుల యనంతరము కామన్సుసభ తిరిగి సమావేశమైనప్పుడు డిప్యూటీప్రధాని క్లెమెంటు ఆట్లీగారిని ప్రశ్నించిరి.

ఆట్లీగారి ప్రత్యుత్తరము

ఆట్లీగారి క్రిందివిధముగా చెప్పిరి:—

బ్రిటనుకును, ద. ఆఫ్రికా ప్రభుత్వమునకును వుత్తర ప్రత్యుత్తరములుగాని, రాయబారములుగాని జరిగియుండె లేదు సామ్రాజ్యస్థదేశముల పరస్పర సంబంధముల విషయమున అంగీకరింపబడుచున్న సిద్ధాంతముల కనుసరణముగా యూనియను ప్రభుత్వమువారును, ద. ఆఫ్రికాయందలి తమ హైకమిషనరుద్వారా ఇండియా ప్రభుత్వమువారును యిందు విషయమై ముఖాముఖిని వ్యవహారము జరుపుచున్నారు.

ఆమన్ (లేబరు) : ఇందు విషయమై తమతో సంప్రదింపవలెనని గాని, తమ సలహా నైకొనవలెనని గాని బ్రిటిషు ప్రభుత్వమువారు కోరిరా?

ఆట్లీ : ఎవరిని ?

ఆమన్ : దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వమువారిని.

ఆట్లీ : అట్టిదేమియు జరిగియుండలేదు.

డిఫెన్సుఆక్టు సవరణ ఆర్డినెన్సు

పార్లమెంటులో ప్రశ్నలు

ఇండియామంత్రి జవాబు

లండను, మే 4:—

"జె. ర. నట్టం 26 వ నిబంధన క్రింద యిండియాలో ఫెడరలుకోర్టు వారి తీర్పుల తీర్పు చెప్పారు గనక దీని విషయంలో ఇండియా దొరతనంవారేమి చేశారు?" అని పార్లమెంటు ప్రజలసభలో యీవారాళ ఒక సభ్యుడు యిండియామంత్రిని అడిగాడు. "ఫెడరలుకోర్టువారితీర్పువల్ల యిండియాలో యేర్పడిన స్థితిని సరిచేయడానికి యిండియా దొరతనంవారు రప్పుడే తగిన యేర్పాటును చేశారు. 26 వ నిబంధనను న్యాయశాస్త్రపద్ధతిలైన దానినిగా చేయుటకున్ను, యీ నిబంధనకింద యిదివరకు చేయబడినవు అతరువులన్నీ కూడా చెల్లేలాగు చేయుటకున్ను యిండియా దొరతనంవారు ఏప్రిలు నెల 28 వ తేదీని కొత్తగా ఒక ఆర్డినెన్సు చేశారు." అని సభలో యిండియామంత్రి అమెరీగారు చెప్పారు. (సూటరు)

జపానునౌకల నష్టం

అట్టుదీవివద్ద జపాను క్రూయిజర్లకు దెబ్బ

వాషింగటను, మే 4:—

అమెరికను జలాంతర్గాములు 2 జపాను డెస్ట్రాయరు నావలను, ఒకటాంకరునావను, ఒక సరకుల నావను, ఒకస్టీమరునావను, ఒక రవాణా నావను ముంచెను. ఒక పెద్ద రవాణానావకు కాడగొట్టెను. బహుశః ముంచబడియుండును. ఇవి ఇటీవల కొత్తగా ముంచబడిన శత్రునావలు.

అమెరికను విమానదాడి

9380 టన్నుల జపానునావపై అమెరికనువిమానాలు బాంబులు వేసెను. గతమాసం ఇది జరిగెను. ఆనావ బహుశః మునిగియుండవచ్చును.

బిస్మార్కు సముద్రంలో బావుదీవి వద్ద రెండు జపాను నావలు కన్పించగా ఒకనావ మిత్రవిమానాలచే ముంచబడెను.

సమ్మాగా వద్ద జపానువారిని కొన్ని పడవలు ముంచివేయబడెను.

ఇటీవల అమెరికను జలాంతర్గాములు 6 జపాను నావలను ముంచినట్లుగా అమెరికా నౌకాశాఖవారు ప్రకటించిరి.

అమెరికను జలాంతర్గాములచే ముంచబడిన శత్రునావలు

ఇంతవరకు అమెరికను జలాంతర్గాములచే సరి 222 జపాను నావలు ముంచబడెను. 155 నిశ్చయంగా ముంచబడెను. 25 బహుశః ముంచబడెను. 42 [illegible] పబడెను.

మద్రాసు (సెలవుల) హైకోర్టు:

హెబియస్ కార్పస్ దరఖాస్తులను కొట్టివేసారు

వైస్రాయి ఆర్డినెన్సు సశాస్త్రీయమని న్యాయమూర్తులప్రకటన

(న్యా॥ హార్విల్, న్యా॥ హాపెల్)

మదరాసు, మే 5:—

ఫెడరల్ కోర్టువారు భా. ర. ని. 26 అశాస్త్రీయమని ఇచ్చిన నిర్ణయమును పురస్కరించుకొని క్రి. ప్రో. 491 సెక్షను క్రింద మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ దరఖాస్తులు పేరిన రిదరఖాస్తుదారులు, అశాస్త్రీయముగ నిర్బంధమునందుంచబడలేదని తాము సంతృప్తి పడుటకు మైతిమనుచు న్యాయమూర్తులు వైస్రాయి ఆర్డినెన్సు శాస్త్రీయమైనదే నని దరఖాస్తులను కొట్టివేసిరి. నేడు గంటలకు తీర్పు చెప్పబడెను.

తీర్పు వివరాలు

భా. ర. ని. 26 అశాస్త్రీయమని ఫెడరల్ కోర్టువారు నిర్ణయము జేసిరి. ఆ దోషమును సవరించుటకు వైస్రాయి ఒక ఆర్డినెన్సును ప్రకటించెను. అది అశాస్త్రీయమనుచూ క్రి. ప్రో. కో. 491 సెక్షనుక్రింద దరఖాస్తులు వేయబడెను. భారత శాసనసభవారు గావించిన చట్టము సందర్భమున వైస్రాయి సవరించుటకు అధికారములేదనియు, ఆర్డినెన్సు వెనుకకు నడువదనియు దరఖాస్తుదారుల తరపు తెలిపినవాదములో తొలి హంశమై యున్నది. భా. ర. చట్టం 72 వ సెక్షను అతనికి అట్టి అధికార మొసగుట లేదనుగది రెండవ అంశము.

ఆర్డినెన్సు-ఎమర్జెన్సీ

'ఎమర్జెన్సీ' ఏర్పడిన వెంటనే గవర్నరు జనరల్ ఆర్డినెన్సును ప్రకటించును. అప్పుడు భారతశాసనసభ ఆర్డినెన్సును సవరించుటకు లేదారద్దుచేయుటకు, (దానికి తోచిన విధమున) అధికారము కలిగియున్నది 72 వ సెక్షను వైస్రాయి అధికారములను నిర్వచించుచున్నది. అతని అధికారములపై నిర్బంధమెద్దియు తెలుపబడుట లేదు.

ఆర్డినెన్సు వర్తింపు విషయము

శాసనసభవారి చట్టమును సవరించుటకు గవర్నరు జనరల్‌కు అధికారము లేదన్న ఎంత అర్థమున్నదో అతని ఆర్డినెన్సు జనుకకు వర్తించదన్న దానిలోగూడా అంతియే అర్థము న్నది. భారతశాసనసభవారు శాసనములు చేయుటకు వాటిని వెనుకకు వర్తింపజేయుటకు నిరోధములేదు. శాసనసభవారు అటుల సవరించు అధికారము కలిగియున్నప్పుడు గవర్నరు జనరల్ గూడా అటుల వ్యవహరించుటకు ఆక్షేపణ లేదు.

సహేతుకమైన అభిప్రాయాలు

పిటిషనర్లు సరియైన అనుమానము, అభిప్రాయములపైననా నిర్బంధమునందుంచబడిరా అను ప్రశ్న పిటిషనర్ల తరపున వచ్చెను.

ఈ విషయమై ఒక నిర్ణయము వచ్చుటకు తగినంత సమాచారము మాకున్నదనలేము. భా. ర. నట్టం సెక్షను 2 (2) (10) ఇప్పుడు సవరించబడిన విధమునూగిన నిర్బంధమును నందుంచిన అధికారులకు అట్టిసంతృప్తి కలిగినవాలును. వారు విద్వేషకుల విధమున వర్తించకుండుటకు అట్టి నిర్బంధము అవసరమైన కార్యనిర్వాహకోద్యోగులకు సదరు ఆర్డినెన్సు సరణ అట్టి అధికారము నిచ్చుచున్నది.

ఎమర్జెన్సీ

ఒక న్యాయవాది ఇప్పుడు ఏమంత 'ఎమర్జెన్సీ' ఏర్పడినదని ప్రశ్నించినారు. ఎమర్జెన్సీ ఏర్పడినదీ లేనిదీ నిర్ణయించు సర్వాధికారము వైస్రాయిదే ఫెడరల్‌కోర్టువారి నిర్ణయమునకు వైస్రాయి. ఆర్డినెన్సు విరుద్ధముకాగు.

పిటిషనర్లు కొట్టివేత

పిటిషనర్లు ఎవ్వరూగూడ అశాస్త్రీయముగ నిర్బంధమునం దుంచబడలేదని మాకు సంతృప్తి కలిగినందున వారి దరఖాస్తులను కొట్టివేయుచున్నాము.

ఫెడరల్‌కోర్టుకు అప్పీళ్లకు అనుమతి న్యాయమూర్తు లిచ్చిరి.

ఇంకో దరఖాస్తు

త్యాగరాజుపిళ్ల అను నతని తరపున శ్రీ జి. వి. సుంబప్పరావుగారు తెచ్చిన దరఖాస్తు వైతీర్పునను సరించి న్యాయమూర్తులు కొట్టివేసిరి.

తీర్పుకు పూర్వము అమ్ముస్వామినాథన్ గారి సందర్భమున ప్రభుత్వ ఆర్డరు దాఖలుచేయబడగ అది సశాస్త్రీయముగనే యున్నదని న్యాయమూర్తులు తీర్పుచెప్పిరి.

పిటిషనర్లతరపు శ్రీ టి. వి. ముద్దుకృష్ణ అయ్యరు, వి. కె. తిరువెంకటాచారి, వి. రాజగోపాలాచారి, రామస్వామి అయ్యరు మున్నగువారును, ప్రభుత్వముతరపు అడ్వొకేటు జనరల్ అల్లాడి కృష్ణస్వామయ్య, ఎన్. రాజగోపాల అయ్యంగారలు వాదించిరి.

* * *

కలకత్తా హైకోర్టు తీర్పు

ఫెడరలుకోర్టులో అపీలు

కలకత్తా, మే 5:—

1942 వ సంవత్సరం రెండవ ఆర్డినెన్సు చెల్లదని కలకత్తా హైకోర్టు స్పెషలు బెంచి వారిమధ్యను తీర్పుచెప్పారు. బెంగాలు దొరతనంవారు దీనిమీద ఫెడరలుకోర్టులో అపీలుచేస్తారని తెలిసింది. ఈ ఆర్డినెన్సు స్పెషలు క్రిమినలుకోర్టులకు నిందితులమీద గల అధికారానికి సంబంధించినదే.

స్థానికవార్తలు

ఒక వర్తకునికి రూ 1000 జరిమానా

మదరాసు, మే 4:—

గోవిందప్పనాయుని వీధిలో ఆహార పదార్థాల వర్తకుడగు శ్రీ బి. సూర్యనారాయణపిళ్ల అను నతనికి చెన్నరాజధాని ప్రధాన మేజిస్ట్రేటు శ్రీ సి. వెంకటేశ్వరయ్యగారు రూ 1000 జరిమానాను విధించిరి:—ముద్దాయి తన గిడ్డంగిలో ఫిబ్రవరి 2 వ తేదీని 1500 బస్తాల బియ్యము, 200 బస్తాల మినుములు, 7 బస్తాల కందిపప్పులు లైసెన్సు లేనిది సేకరించి పెట్టియుండినట్లు ఆరోపణ గావింపబడెను. మేజిస్ట్రేటు ముద్దాయిపై రీతిగా దేశరక్షణ నిబంధనల క్రింద జరిమానా విధించెను.

గాయాల మూలమున ఆసుపత్రిలో మరణము

ఏప్రిలు 28 వ తేదీని పూనమల్లి హైరోడులో బస్సు ఢీకొనినందువల్ల తీవ్రముగా గాయపడి చికిత్సకై జనరలు ఆసుపత్రిలో చేర్చబడిన మాధవరము నివాసి కేశవరెడ్డి (35) అను నతడు నిన్న రాత్రి ఆసుపత్రిలో చనిపోయెను.

వ్రేలుడువల్ల గాయాలు కలిగెను

చెంగల్పట్టుజిల్లా రామనాథపురం చేరి నివాసి మురుగన్ ఉరఫు మునుస్వామి అను నతనికి వ్రేలుడుమూలమున కలిగిన గాయాలచికిత్సకై ఆతడు నిన్నమధ్యాహ్నం మదరాసు జనరలు ఆసుపత్రికి తేబడెను.

అసెంబ్లీ ఉప ఎన్నిక

రిటర్నింగు ఆఫీసరు శ్రీ సి. పుల్లారెడ్డిగారు అసెంబ్లీ ఉప ఎన్నికలో [illegible] నిమిత్తమై [illegible] జరిపిన [illegible] క్రింద [illegible] ప్రకటించిరి:—

శ్రీ [illegible] రంగనాయకులు (కాంగ్రెసు)
శ్రీ [illegible]
శ్రీ [illegible]
శ్రీ [illegible]
శ్రీ [illegible]

జిల్లా కలెక్టరుల సభ

[illegible] ప్రభుత్వం [illegible] కలెక్టరుల సభికు హాజరగుట [illegible] కలెక్టరు శ్రీ యం. శ్రీనివాసశాస్త్రిగారు [illegible] తిరిగివచ్చిరి.

జగతు నారాయణగారికి

మూడేళ్లు కఠినశిక్ష

పాట్నా, మే 5:—

నీహారులో వెనుక పార్లమెంటరీ కార్యదర్శిగా వున్న జగతు నారాయణలాలుగారికి స్పెషలు మేజిస్ట్రేటు జే. ర. నట్టం 38(5), 56(4) నిబంధనల కింద శిక్ష వేశారు. లాలుగారు పాట్నా స్పెషలుజడ్జి బెహూరుగారి కోర్టులో అపీలు చేశారు. బెహూరుగారు వీళ్ళ లాలుగారి అపీలును కొట్టేశారు. పైగా లాలుగారికి మూడేళ్లు కఠినశిక్ష వేశారు.

కేసు వివరాలు

1942 ఆగస్టులో లాలుగారు పాట్నాలో ఒక బహిరంగసభలో ఉపన్యసించారు. అతను బతలూగులో వున్న పోలీసు స్టేషనును ప్రజలు వశపరచుకోవలెను దానిమీద కాంగ్రెసుజండాను లేవనెత్తవలెనని ఆసభలో లాలుగారు కెప్పారు. దానిఫలితంగా 5000 మంది ప్రజలు ఆ పోలీసుస్టేషనును ముట్టడి వేశారు. పోలీసువారు ప్రజలమీద తుపాకులను కాల్చి వారిని తరిమేశారు అని కింది కోర్టులో పోలీసువారు లాలుగారిమీద కేసు చేశారు.

రాకపోకలు

[illegible] పి. పి. పాత్రోగారు నిన్న పాలకొండ త్రోవా వైజాగుకు, రా॥ బి॥ పి. కరుణాకర మీనాన్ గారు బెంగుళూరుకు వెళ్లిరి.

కార్మిక కమీషనరు యస్. ఆర్. క్రిష్ణగారు వేడుచేయుము [illegible] వెళ్లిరి.

[illegible] ఇంకా [illegible] సభ్యులు కంట్రోలుగ శ్రీ యం. పి. పాయిగారు బెంగుళూరు నుండి వేడుదయమున చెన్నపురికి తిరిగివచ్చిరి.